# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 243 | హైదరాబాద్ | మంగళవారం | 17- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


# కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

- 31 లక్షల మందికి ప్రయోజనం
- శాసన మండలిలో మంత్రి ఉత్తమ్ ప్రకటన

**హైదరాబాద్,డిసెంబర్16ప్రజాక్షేత్రం:**

ప్రభుత్వ అంచనా ప్రకారం.. కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండవచ్చని.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో.. ప్రభుత్వంపై అదనంగా రూ.956 కోట్ల భారం పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను జారీ చెయ్యబోతున్నట్లు ఉత్తమ్ వెల్లడించారు ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు.. మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించారని చెప్పారు. తనను ఛైర్మన్‌గా, సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సభ్యులుగా ఉన్నారని వెల్లడించారు. ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై.. సిఫారసులను కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు తెలిపారుతెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్న



ట్లు ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కుడా మంత్రివర్గ మిగతా 2లో...

# బీఏసీ లేకుండానే 2 బిల్లులు

- ఎన్ని రోజులు సభ నడుపుతారో స్పష్టతలేదు
- సభ కనీసం 15 రోజులు నడపాలి
- అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై హరీశ్‌రావు మండిపాటు
- శాసనసభలో విపక్ష సభ్యుల నినాదాలు
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డుల ప్రదర్శన
- సభా మర్యాదలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు
- ఆవేదన వ్యక్తం చేసిన శాసనసభ స్పీకర్
- సభా సంప్రదాయాలను విపక్షసభ్యులు పట్టించుకోవట్లేదు
- బీఆర్ఎస్ తీరును ఖండించిన మంత్రులు
- ఎలాంటి నిర్ణయాలు లేకుండానే ముగిసిన బీఏసీ సమావేశం
- 21వరకు అసెంబ్లీ సమావేశాలు
- బిఎంసిలో శాసనసభ స్పీకర్ నిర్ణయం
- బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్



**హైదరాబాద్,డిసెంబర్16ప్రజాక్షేత్రం:**

హరీశ్ రావు ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. బీఏసీ లేకుండానే 2 బిల్లులు ప్రవేశపెట్టి, చర్చ పెట్టడం సంప్రదాయ విరుద్ధమని, కనీసం బీఏసీ మీటింగ్?లో ఎన్ని రోజులు సభ నడుపుతారో కూడా స్పష్టంగా చెప్పడం లేదన్నారు. సభ కనీసం 15 రోజులు నడపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాత్రం 3, 4 రోజులు సభ నడుపుతామని చెబుతోందని ఇలా అయితే ప్రజా సమస్యలపై చర్చ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై కూడా హరీశ్ రావు మండి పడ్డారు. తొలిరోజు టీ షర్టులతో వస్తే ఎందుకు ఆపారని మీటింగ్?లో నిలదీశామని హరీశ్‌రావు తెలిపారు. టీషర్టుతో పార్లమెంటుకు రాహుల్ వెళ్లట్లేదా అని ప్రశ్నించారు. లగచర్ల రైతులకు బేడీలపై చర్చించాలంటే స్పందించట్లేదన్నారు. సభలో పర్యాటకం కంటే లగచర్ల రైతులపై చర్చే ముఖ్యమని చెప్పామన్నారు. ప్రతి రోజూ జీరో అవర్ ఉండాలని కోరినట్లు హరీశ్‌రావు తెలిపారు.అయితే ఈ ఆరోపణలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖండించారు. అసెంబ్లీ నిబంధనల మేరకే బీఏసీ జరిగిందని స్పష్టం చేశారు. బీఏసీలో బీఆర్ఎస్ వ్యవహరించిన తీరు సరిగ్గాలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీ లాబీలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అసెంబ్లీ ఎన్ని రోజులు నడుపాలన్నది స్పీకర్ నిర్ణయిస్తారని, ఈ విషయం పదేళ్లు పాలించిన వారికి ఇది తెలియదా అంటూ ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పినట్లు సభ పనిదినాలు ఉండాలంటే ఎలా అని ప్రశ్నించారు. తాను ఎల్‌వోపీగా ఉన్నప్పుడు గత ప్రభుత్వం ఇలాగే చేసిందన్న విషయం తనకు తెలియదా అన్నారు. ఇప్పుడు కూడా సభ ఎన్ని రోజులు జరపాలో స్పీకరే మిగతా 2లో..

## నేడు లోక్‌సభ ముందుకు

# జమిలి బిల్లు

- సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి
- అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం




**న్యూఢిల్లీ,డిసెంబర్16ప్రజాక్షేత్రం:**

దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్‌షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మిగతా 2లో..

## రాజ్యాంగ పరిక్షణకు

# తీసుకున్న చర్యలేవీ

- నెహ్రూను విమర్శించడం ఎంతవరకు సబబు
- రాజ్యసభలో చర్చలో ఏకిపారేసిన మల్లిఖార్జున ఖర్గే



**న్యూఢిల్లీ,డిసెంబర్16ప్రజాక్షేత్రం:**

రాజ్యసభలో రాజ్యాంగంపై వాడీవేడి చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై విమర్శలు చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, భాజపాపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విరుచుకుపడ్డారు. నిర్మలా సీతారామన్ జేఎన్‌యూ నుంచి పట్టభద్రురాలు, ఆర్థిక నిపుణురాలు కావొచ్చు గానీ.. ఆమె చర్యలు మాత్రం బాగాలేవంటూ విమర్శించారు.'భాజపా విభజన సూత్రాన్ని నమ్ముతోంది. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం కావాలి. భాజపా పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను భాజపా కించపరుస్తోంది. దేశం కోసం భాజపా ఎప్పుడూ పోరాటం చేయలేదు. అలాంటి మిగతా 2లో...

# జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

- ఉద్యోగాల ఖాళీల అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, డిసెంబర్ 16ప్రజాక్షేత్రం:**

తెలంగాణలో ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు జాబ్ కేలండర్ ఆధారంగా ఉంటాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క తెలిపారు. ఉద్యోగాల ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలను నిర్వహిస్తామన్నారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేపడుతు న్నామని తెలిపారు. శాసన మండలిలో ఆయన మాట్లాడారు. ఉద్యో గాల భర్తీ కోసమే జాబ్ క్యాలెండర్ ప్రకటించామని మిగతా 2లో..



# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

- లోక్‌సభలో ఆందోళన వ్యక్తంచేసిన ప్రియాంక
- తక్షణ చర్యలకు ప్రభుత్వానికి డిమాండ్




## రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన

# చరిత్ర కాంగ్రెస్‌ది


- ఇప్పుడేమో రాజ్యాంగం అంటూ కలవరిస్తోంది
- లోక్‌సభలో దుయ్యబట్టిన మంత్రి నిర్మలా సీతారామన్




## మార్చి 5నుంచి

# ఇంటర్ పరీక్షలు

- ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్
- తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల




**హైదరాబాద్,డిసెంబర్16ప్రజాక్షేత్రం:**

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 25 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. జనవరి 29న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష జరగనుంది. ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షను ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు జనవరి 1న, సెకండియర్ విద్యార్థులకు ఫిబ్రవరి 1న నిర్వహించనున్నారు. రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఒకేసారి ఈ పరీక్షను నిర్వహిస్తారు.ఇంటర్ రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 3, 2025 నుంచి ఫిబ్రవరి 22, 2025 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. రెండు సెషన్లలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ మిగతా 2లో..

# రైతు భరోసాకు లిమిట్ 7 లేదా 10 ఎకరాలు

- ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సు
- ప్రజాప్రతినిధులు, ఐఏఎస్,ఐపీఎస్, గ్రూప్ 1 ఆఫీసర్లకు వద్దు
- గతంలో మాదిరి రాళ్లురప్పలు,చెట్టుపుట్టలు, రోడ్లకు ఇవ్వొద్దు
- కేవలం సాగు భూములకేఇవ్వాలని సూచనలు
- సబ్ కమిటీ సిఫార్సులపై అసెంబ్లీలో చర్చించనున్న ప్రభుత్వం



హైదరాబాద్ డిసెంబర్ 16 (ప్రజాక్షేత్రం):

రైతు భరోసాకు తప్పనిసరిగా లిమిట్ పెట్టాలని ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసింది. గతంలో మాదిరి దుబారా జరగకుండా, పక్కా నిబంధనలతో పథకాన్ని అమలు చేయాలని సూచించింది. రైతు భరోసాపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. అందులో పలు కీలక సిఫార్సులు చేసినట్టు తెలిసింది. రైతు భరోసాకు సీలింగ్ పెట్టాలని ప్రభుత్వానికి సబ్ కమిటీ సూచించింది. 'రైతు భరోసా అమలుపై అభిప్రాయ సేకరణ చేపట్టాం. ఎన్ని ఎకరాలు ఉంటే అంతకు పెట్టుబడి సాయం అక్కర్లేదని, పరిమితి పెట్టాలని సూచనలు వచ్చాయి. ఎక్కువ శాతం మంది రైతులు ఏడు, ఏడున్నర ఎకరాల వరకు లిమిట్ పెట్టాలన్నారు. కొంతమంది 10 ఎకరాలు, ఇంకొంత మంది 5 ఎకరాల వరకే ఇవ్వాలన్నారు" అని తెలిపింది. రాష్ట్రంలోని భూకమతాలను పరిశీలిస్తే 5 ఎకరాల వరకు ఉన్న చిన్న, సన్నకారు రైతులే 90 శాతానికి పైగా ఉన్నారని చెప్పింది. అలాగే ప్రజాప్రతినిధులు (ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు), ఐఏఎస్, ఐపీఎస్ లతో పాటు గ్రూప్ 1 ఆఫీసర్లకూ రైతు భరోసా ఇవ్వాల్సిన అవసరం లేదని సిఫార్సు చేసింది.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కింద ఎకరాకు రూ.7,500 ఇవ్వాల్సి ఉందని కేబినెట్ సబ్ కమిటీ పేర్కొంది. "గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు బంధు కింద ఎకరాకు రూ.5 వేలు ఇచ్చారు. అది ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు (పార్టీ మినహా) ఇచ్చారు. దీంతో ప్రతి సీజన్కు యావరేజ్గా రూ.7,600 కోట్లు ఖర్చయింది. మరోవైపు చెట్టుపుట్టలు, రాళ్లురప్పలు, హైవేలు, రోడ్లు, వెంచర్లకు, భూసేకరణ కింద పోయిన భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు జమ చేసింది. దీంతో వేల కోట్లు వృథా అయ్యాయి. ఇక మీదట ఆ పొరపాట్లు జరగకుండా పక్కాగా సాగు భూములకే రైతు భరోసా అందించాలి. టెక్నాలజీని వాడుకుని ఏ సర్వే నెంబర్ భూముల్లో ఏయే పంటలు వేశారో శాటి లైట్, డిజిటల్ సర్వేలతో గుర్తించి పెట్టుబడి సాయం అందించాలి' అని ప్రభుత్వానికి సబ్ కమిటీ సూచించింది.

### సీజన్ కు రూ.7,500 కోట్లు..

వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం.. ఈ వానాకాలం సీజన్లో 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి, పత్తి పంటలే ఎక్కువ మొత్తంలో ఉన్నాయి. ఏ రైతు ఎన్ని ఎకరాల్లో ఏయే పంటలు వేశారో ఏఈఓలు ఇప్పటికే ఆన్ లైన్ లో నమోదు చేశారు. ఒకవేళ ప్రభుత్వం మొత్తం సాగైన భూములకు ఎకరాకు రూ.7,500 చొప్పున రైతు భరోసా ఇస్తే.. సీజన్ కు దాదాపు రూ.10 వేల కోట్లు అవసరమవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. అలా కాకుండా సీలింగ్పెట్టినా, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఇన్కమ్ ట్యాక్స్పేయర్స్ లాంటి వాళ్లను మినహాయించినా.. ఈ మొత్తం తగ్గుతుందని అంటున్నారు. నిబంధనలు పక్కాగా అమలు చేస్తే సరాసరి గతంలో ఇచ్చినంతనే రూ.7,500 కోట్లు సరిపోతాయని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఈసారి వ్యవసాయేతర భూములకు ఎట్టి పరిస్థితుల్లోనూ రైతు భరోసా ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. సాగు భూముల లిస్టులో నుంచి నాన్అగ్రికల్చర్ భూములను తీసేయనుంది. ఇలా కనీసం 15 లక్షల ఎకరాలు తీసేసే చాన్స్ఉన్నట్టు తెలిసింది. దీంతో దాదాపు రూ.1,300- కోట్ల నుంచి రూ.1,500 కోట్ల దుబారాను అడ్డుకునే అవకాశం ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగులో లేని రాళ్లురప్పలు, గుట్టలకు, వెంచర్లకు, ఇండ్లకు, హైవేలకు, రోడ్లకు ఇతరత్రా వాటికి రైతు బంధు కింద ఏకంగా రూ.20 వేల కోట్లకు పైగా చెల్లించినట్టు తెలుస్తున్నది.

### అసెంబ్లీలో చర్చించి నిర్ణయం..

కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది.కమిటీ సూచనల మేరకు ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి? ఎవరెవరికి ఇవ్వాలి?అనే దానిపై ప్రతిపక్షాల సలహాలు, సూచనలు తీసుకోనుంది. ఆ తర్వాతే రైతు భరోసా విధివిధానాలు ఖరారు చేయనున్నట్టు తెలుస్తున్నది. కాగా, సంక్రాంతి తర్వాత రైతు భరోసా జమ చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## నేడు లోక్ సభ ముందుకు జమిలి బిల్లు

మెదటిపేజీ తరువాయి

మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. ఈ క్రమంలో మోదీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ)కి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్గా ఉంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు. లోక్సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్సభ ముందుకుతీసుకురావాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20తో ముగియనున్నాయి.

## రాజ్యాంగ పరిక్షణకు తీసుకున్న చర్యలేవీ

మెదటిపేజీ తరువాయి

వ్యక్తులు నెహ్రూ గురించి మాట్లాడటం విడ్డూరం. రాజ్యాంగానికి భాజపా అనుకూలమా? వ్యతిరేకమా? ప్రాథమిక సమస్యల పరిష్కారానికి భాజపాకు ఆసక్తిలేదు అంటూ విమర్శలు చేశారు.. జాతీయ జెండా, రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించని వారు.. రాజ్యాంగంపై మాకు పాఠాలు చెబుతున్నారు. అవాస్తవాలతో దేశాన్ని తప్పుదోవపట్టిస్తున్నారు. గోబెల్స్ కంటే కూడా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఆహార భద్రత చట్టం కొవిడ్ సమయంలో పేదలను ఆదుకొంది. రాజ్యాంగం బలోపేతానికి ప్రధాని ఏం చర్యలు తీసుకున్నారు? ఏం సాధించామో ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి' అన్నారు. 'మనుస్మృతి ఆధారంగా లేదని రాజ్యాంగాన్ని ఆరెస్సెస్ వ్యతిరేకించింది. రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను వారు అంగీకరించలేదు. 2002 జనవరి 26న తొలిసారి ఆరెస్సెస్ హెడ్క్వార్టర్స్లో ఎగురవేయాల్సిన తప్పనిపరిస్థితి ఎదురైంది. ప్రధాని నరేంద్ర మోదీ అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలకు రూ.15లక్షలు చొప్పున వేస్తానని అవాస్తవాలు చెప్పారు. రాజ్యాంగాన్ని బలోపేతం చేసేందుకు గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేశారు? 1971లో పాకిస్థాన్ను భారత్ ఓడించి తూర్పుపాకిస్థాన్కు (నేటి బంగ్లాదేశ్) విముక్తి కల్పించిన రోజు (డిసెంబర్ 16న)ను విజయ్ దివస్గా చేసుకొంటున్నాం. బంగ్లాదేశ్లో మైనార్టీలను ఆదుకోవడంలో ఇందిరా గాంధీని భాజపా నేతలు స్ఫూర్తిగా తీసుకోవాలి' అని సూచించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యసభలో చర్చ మొదలయ్యింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే సోమవారం సభలో ప్రసంగిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్షాపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'అమిత్ షా పెద్ద వాషింగ్ మిషన్ కొన్నాడు. ఆ మెషిన్లోకి ఎవరెళ్లినా.. వారు పరిశుద్ధులై బయట కొస్తారు' అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షపార్టీ నేతలపై ఈడి దాడులతో కేంద్రం అవినీతిపరులుగా ముద్ర వేస్తోంది. ఆ సమయంలో వారు బిజెపిలోకి చేరుతున్నారు. వీరలా బిజెపిలోకి చేరగానే.. అవినీతిపరులు కాస్తా.. నీతిపరులైపోతున్నారన్న అర్థం వచ్చేలా సభలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఏదైనా రాష్ట్రం లేదా ప్రాంతంలో మీకు వ్యతిరేకంగా ఓటు వేస్తే? వ్యతిరేకంగా మీరు ప్రతీకారం తీర్చుకోకూడదు' అని ఖర్గే హితవు పలికారు. కాగా, ఎగువ సభలో మణిపూర్ సంక్షోభం అంశాన్ని ఖర్గే లేవనెత్తారు. ప్రధాని మోదీ ఎన్నికలు ఎక్కడుంటే అక్కడికి వెళ్తారు. కానీ ఆయన ఇంతవరకు మణిపూర్ వెళ్లలేదు. అక్కడికెళ్లేందుకు ఆయన ఇష్టపడడం లేదు అని ఖర్గే విమర్శించారు. అదే సమయంలో రాహుల్ మణిపూర్కి వెళ్లారని, అక్కడి యాత్ర చేపట్టారని ఖర్గే గుర్తు చేశారు. 'మీకు చాలా భద్రత ఉంది. అయినా మణిపూర్కి మీరెందుకు వెళ్లడం లేదు మీరు ఈ సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదు' అని ఖర్గే ప్రధానిని నిలదీశారు.

## బంగ్లాదేశ్లో హిందువులపై దాడులు

న్యూఢిల్లీ,డిసెంబర్16ప్రజాక్షేత్రం:

బంగ్లాదేశ్ ఘటనలపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఆ దేశంలో మైనారిటీలు, హిందువులపై దాడులు జరుగుతున్న ఘటనలపై లోక్సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ మాట్లాడారు. ఆ దాడులపై భారత్ గళం విప్పాలని కోరారు. 'బంగ్లాదేశ్ లో మైనారిటీలైన హిందూ, క్రిస్టియన్లపై జరుగుతున్న దాడులపై భారత ప్రభుత్వం గళం విప్పాలి. ఆ దేశంతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దేందుకు అక్కడి ప్రభుత్వాన్ని కోరాలని అన్నారు. విజయ దివస్ సందర్భంగా 1971 యుద్ధంలో అమరులైన వారికి లోక్సభ వేదికగా సెల్యూట్ చేశారు. ఆనాటి తూర్పు పాకిస్థాన్ పరిస్థితిని ఇందిరాగాంధీ ధైర్యంగా చక్కదిద్దారని కొనియాడారు. ఇకపోతే ప్రియాంకా బ్యాగ్ అందరి దృష్టిని ఆకర్షించింది. దానిపై 'పాలస్తీనా' అని ఇంగ్లీష్లో రాసి ఉంది. ఇజ్రాయెల్ దాడులతో దుర్భర పరిస్థితులను అనుభవిస్తోన్న పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఆమె దానిని తీసుకువచ్చారు. ఇదిలా ఉంటే.. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనార్టీలపై దాడులు పెరిగి పోతున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి.దీనిపై ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ.. దాడులను నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈవిషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు.

## కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

మెదటిపేజీ తరువాయి

ఉప సంఘం పరిగణ నలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం.. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు.. కేబినెట్ ముందుంచి నట్లు ఆయన వివరించారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేబడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండాలలో కుడా చౌక ధరల దుకాణాల ఏర్పాటు చేస్తామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డ రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో.. దారి మళ్లుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే తెల్ల రేషన్ కార్డు దారులందరికి ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణా ప్రాంతంలో.. 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉండేవన్నారు. మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇక్కడి నుండి ఆంధ్రప్రదేశ్కు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారని.. 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులు రద్దు అయినట్లు ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణా ఏర్పడ్డాక 2.7 కోట్ల లబ్ధిదారులకు గాను మొత్తం 89 లక్షల 21 వేల 907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.

## జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

మెదటిపేజీ తరువాయి

దశలవారీగా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. కాగా, 'అదిగో జాబ్ క్యాలెండర్.. ఇదిగో జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగులను ఊరించిన రేవంత్రెడ్డి సర్కారు, ఈ ఏడాది ఆగస్టు 3న గత అసెంబ్లీ సమా వేశాల సందర్భంగా ఖాళీల వివరాల్లేని.. నోటిఫికేషన్, పరీక్షల తేదీ ల్లేని జాబ్ క్యాలెండర్ను ప్రకటించి ఉసూరుమనిపించింది. జాబ్ క్యాలెండర్లో మొత్తం 20 రకాల షెడ్యూళ్లను ప్రకటించగా వీటిలో అర్హత పరీక్ష అయిన టెట్ రెండు సార్లు ఉన్నది. మిగతా 18లో గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు గతంలో జారీ అయినవే కావడం గమనార్హం. పరీక్షలు మాత్రమే నిర్వహించాల్సి ఉన్న వీటిని కూడా కొత్త జాబ్ క్యాలెండర్లో ప్రకటించి కాంగ్రెస్ సర్కారు తన ఖాతాలో వేసుకున్నది. యూపీఎస్సీ ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తుంది. నోటిఫికేషన్ తేదీ, దరఖాస్తు గడువు, రాత పరీక్ష తేదీ లాంటి పూర్తి వివరాలు అందులో పొందుపరుస్తుంది. కానీ రేవంత్ సర్కారు ప్రకటించిన జాబ్ క్యాలెండర్లో ఇవేవీ లేవు. కేవలం ఫలానా నెలలో నోటిఫికేషన్ ఇస్తాం.. ఫలానా నెలలో పరీక్ష నిర్వహిస్తామన్న వివరాలు మాత్రమే ప్రకటించారు.

## మార్చి 5నుంచి ఇంటర్ పరీక్షలు

మెదటిపేజీ తరువాయి

పబ్లిక్ పరీక్షల టైమ్ టేబుల్ విడుదలైంది. మార్చి 1నుంచి ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా ప్రకటించారు. ఇంటర్మీడియట్ రెగ్యులర్,ఒకేషనల్ విద్యార్థులకు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయి.

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఇదే..

ఫస్ట్ ఇయర్ పరీక్షల తేదీలు ఇవే

05-03-2025 - పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్
07-03-2025 - పార్ట్-1 ఇంగ్లీష్ పేపర్
11-03-2025 - మాథ్స్ పేపర్ 1 'ఏ' బోటని పపెర్-1 , పొలిటికల్ సైన్స్ పేపర్-1
13-03-2025 - మ్యాథ్స్ పేపర్ 1'బీ' , జూలాజి పేపర్ -1, హిస్టరీ పేపర్-1
17-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్
19-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్

సెకెండ్ ఇయర్ పరీక్షల తేదీలు ఇవే

06-03-2025 - పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్
10- 03-2025 - పార్ట్-1 ఇంగ్లీష్
12-03-2025 - మాథ్స్ పేపర్ 2'ఏ', బోటని , పొలిటికల్ సైన్స్
15-03-2025 - మ్యాథ్స్ పేపర్ 2'బీ' , జూలాజి, హిస్టరీ
18-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్
20-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్

# బీఏసీ లేకుండానే 2 బిల్లులు

మెదటిపేజీ తరువాయి

నిర్ణయిస్తారని తేల్చి చెప్పారు.శాసనసభలో విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభ రేపటికి వాయిదా పడింది. సభా మర్యాదలు దెబ్బతీసేలా సభ్యులు వ్యవహరిస్తున్నారని స్పీకర్? ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్లో బీఏసీ సమావేశమైంది. అయితే బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశారు. సభా పని దినాలు, సబ్జెక్ట్పై క్లారిటీ ఇవ్వనందుకు వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ప్రకటించింది. మరోవైపు టీ షర్ట్స్పై బీఏసీలో వాడి వేడి చర్చ జరిగింది. టీ షర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్కు రాహుల్ గాంధీ టీ షర్ట్స్ వేసుకుని వెళ్లడం లేదా అని సమావేశంలో హరీష్ రావు ప్రశ్నించారు. బీఏసీ సమావేశంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియాతో నిర్వహించిన చిట్చాట్లో ఆయన మాట్లాడుతూ.. గంట సేపు సమావేశం జరిగినా సభ పనిదినాలపై స్పష్టత ఇవ్వడం లేదని ఆయన అన్నారు. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేసినట్ల మాజీ మంత్రి తెలిపారు. 'మేము 15రోజులు సభ పెట్టాలని అడిగాము. సభను నాలుగైదు రోజులే నడిపే మూడ్లో ఉన్నారు. మమ్మల్ని అడ్వయిజ్ మాత్రమే ఇవ్వాలని సీఎం అన్నారు. కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అంటున్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసింది. ప్రోటోకాల్ పాటించడం లేదని స్పీకర్కు చెప్పాం. బీఏసీ పెట్టకుండానే బిల్స్ ఎలా పెడతారు అని అడిగాము. పెళ్ళిళ్లు ఉన్నాయని సభ పెట్టకపోవడం ఏంటని అడిగాము. కనీసం 15 రోజులు ఈసారి సభ నడపాలని బీఆర్ఎస్ నుంచి అడిగాం. ప్రతిరోజూ జీరో అవర్ పెట్టాలని అడిగాం. టీషర్ట్లతో ఎందుకు రానియడం లేదని గట్టిగా అడిగాము. మీ నాయకుడు రాహుల్ గాంధీ టీ షర్ట్లతో వెళ్ళాడు కదా అని గుర్తు చేశాము. బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారు' అంటూ హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. స్పీకర్ ఛాంబర్లో బీఏసీ భేటీ జరిగింది. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం హరీష్రావు, ఎంఐఎం సభ్యులు హాజరయ్యారు. కాగా.. సభలో మీరు కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అనడంతో బీఆర్ఎస్ వాకౌట్ చేసిందన్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసిందని హరీష్ రావు తెలిపారు. సభ పని దినాలు అజెండా పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని నిరసన తెలిపామన్నారు. సభ గంటన్నర పాటు కొనసాగిందన్నారు. సభలో మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. దీంతో సభ్యుల వద్ద ప్లకార్డులను తీసుకురావాలని మార్షల్స్కు స్పీకర్ ఆదేశించారు. ప్లకార్డులను మార్షల్స్కు ఇస్తే మాట్లాడే అవకాశమిస్తామని స్పీకర్ సభ్యులకు సూచించారు. విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభను రేపటికి వాయిదా వేశారు. శాసనసభలో బీఆర్ఎస్ నేతల తీరును ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రిశ్రీధర్ బాబులు ఖండించారు. పర్యాటక అంశంపై మంత్రి మాట్లాడుతుంటే అడ్డుకున్నారని మండిపడ్డారు. సభా సంప్రదాయాలను విపక్షసభ్యులు పట్టించుకోవట్లేదని ఆక్షేపించారు. సభా మర్యాదకు భంగం కలిగించడం సరికాదని భట్టి విక్రమార్క హితవుపలికారు.

సభాపతిపై విపక్ష సభ్యులకు గౌరవం ఉండా లని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు శాసన సభలో బీఆర్ఎస్ నాయకులు ప్లకార్డులు ప్రదర్శించడాన్ని మంత్రి శ్రీధర్బాబు తప్పుపట్టారు. సభా సంప్రదాయాలను విపక్షాలు గౌరవించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ ఆదేశాలను సభ్యులు పక్కన పెట్టడం సరికాదన్నారు. విపక్షాలు లేవనెత్తిన ప్రతి అంశంలో ప్రభుత్వం జవాబిస్తుందన్నారు. బీఏసీ భేటీలో విప క్షాలు అభిప్రాయాలు తీసుకున్నారని తెలిపారు. విపక్ష సభ్యులు సభా సమయం వృథా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండి పడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మరో ఐదు రోజుల పాటు జరుగనున్నాయి. ఈ మేరకు బీఏసీలో నిర్ణయం తీసు కున్నారు. ఈనెల 21 వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి.

## రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

న్యూఢిల్లీ,డిసెంబర్16ప్రజాక్షేత్రం:

కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని కాంగ్రెస్ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దుయ్యబట్టారు. ఇప్పుడు మాత్రం రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోందని సీతారామన్ మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. అధికార పక్షం తరఫున కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చర్చను ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'రెండో ప్రపంచయుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్ర్యం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి. కాలక్రమంలో పలు దేశాలు తమ రాజ్యాంగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశాయి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకొని నిలబడింది. వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది.ఇందిర హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించా రు. 'కాంగ్రెస్ చేసిన సవరణలు రాజ్యాంగం బలోపేతానికి కాదు. అధికారంలో ఉన్నవారిని రక్షించు కోవడానికి.. కుటుంబం కోసం ఈ ప్రక్రియను ఉపయోగించారు' అని వ్యాఖ్యలు చేశారు. ఇందిర అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని నిలిపివేయాలని ప్రయత్నించారని భాజపా చీఫ్, కేంద్రమంత్రి జేపీ నడ్డా విమర్శించారు.ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నుంచి అభ్యంతరం వ్యక్తమైంది.

## పీఎస్‌లో గన్ సరెండర్ చేసిన మోహన్‌బాబు

హైదరాబాద్ డిసెంబర్ 16 (ప్రజాక్షేత్రం):

ప్రముఖ టాలీవుడ్ నటుడు మంచు మోహన్ బాబు చంద్రగిరి పోలీస్ స్టేషన్ లో లైసెన్స్ డ్ గన్ అప్పగించారు. తన లైసెన్స్ డ్ గన్ను మోహన్ బాబు డిపాజిట్ చేశారు. తన పీఆర్వో ద్వారా నిన్న మోహన్ బాబు గన్ అప్పగించారు. ఇటీవల హైదరాబాద్ పోలీసుల ఆదేశాలతో గన్ అప్పగించారు. మీడియా ప్రతినిధి రంజిత్పై దాడి కేసు దర్యాప్తు కీలక మలుపు తిరిగింది. నటుడు మోహన్ బాబు లైసెన్స్ తుపాకీని స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. మోహన్ బాబు వాంగ్మూలాన్ని నమోదు చేయలేకపోయామని, ఆయన కుటుంబ సభ్యులు మాత్రమే అందుబాటులో ఉన్నారని అధికారులు తెలిపారు. అవసరమైతే తన తుపాకీని అప్పగిస్తానని మోహన్బాబు విచారణలో పోలీసులకు సమాచారం అందించారు. అయితే అతని ఆచూకీపై తమకు ఎలాంటి సమాచారం లేదని పోలీసులు పేర్కొంటున్నారు.



అతని కుటుంబ సభ్యుల ప్రకారం, నటుడు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. మోహన్ బాబు పరారీలో ఉన్నారని సోషల్ మీడియా భారీగా ప్రచారం జరిగింది. దానిపై స్పందించిన మోహన్ బాబు పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తానని చెప్పారు.

## తెలంగాణ ఉద్యమకారుడు భువనగిరి మండల అధ్యక్షులుగా కొండాపురం శ్రీను





వలిగొండ డిసెంబర్ 16 (ప్రజాక్షేత్రం)

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ %జీూజ% యాదాద్రి భువనగిరి మండల అధ్యక్షులుగా కొండాపురం శ్రీనును నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ సోమవారం రోజున నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా కొండాపురం శ్రీను మాట్లాడుతూ నన్ను ఉద్యమకారుల %జీూజ% భువనగిరి మండల అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఉద్యమకారులకు రావాల్సిన హక్కుల కోసం తప్పకుండా పనిచేస్తానని అన్నారు

## నేడు కొండాపూర్ మండల గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

- మండల విద్యుత్ అధికారి సిద్దిరాజ్




కొండాపూర్ ప్రత్యక్షేత్రం డిసెంబర్ 16

కొండాపూర్ మండల గ్రామాలలో నేడు మంగళవారం రోజున ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 03.00 గంటల వరకు 132/33 కె వి సదాసివ్‌పేట సబ్ స్టేషన్‌లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరపరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ అధికారి సిద్దిరాజు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదాసివపేట సబ్ స్టేషన్‌లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరపరాలో అంతరాయం ఉంటుంది. కొండాపూర్ మండల పరిధిలో ఉన్న గ్రామాలకు అంతరాయం ఉంటుంది. కావున వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు. అసౌకర్యానికి చింతిస్తున్నారు.

## కత్తిపూడిలో వైభవంగా ముగిసిన షష్టి మహోత్సవాలు

- చంటిబాబుని సన్మానించిన రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ



శంఖవరం,డిసెంబర్ 16 ( ప్రజాక్షేత్రం ప్రతినిధి)

కత్తిపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు ఆదివారం రాత్రితో వైభవంగా ముగిసినట్లు ఆలయ కమిటీ చైర్మన్, ఉత్సవ కమిటీ చైర్మన్లు గాబు గంగాధర్,కేళంగి హరినాథ్ తెలిపారు. ఆలయం వద్ద షష్టిమహోత్సవాలు పురస్కరించుకొని 9 రోజులుగా పలు కార్యక్రమాలు నిర్వహించామని,కార్తీక మాసం నుంచి ఇప్పటివరకు ఆలయ ప్రాంగణంలో పూసపాటి శివ చంటిబాబుచే ప్రతిరోజు కార్తీక పురాణం భక్తులకు వినిపించారని,ఆదివారం రాత్రి గుడి చరిత్రను డాక్యుమెంటరీ రూపంలో భక్తులకు చూపించామని భక్తులను విశేషంగా ఆకట్టుకుందని అన్నారు. అనంతరం కార్తీక పురాణం వినిపించిన శివ చంటిబాబుని స్థానిక టిడిపి నేత,టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు(శివ)ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ షష్టి మహోత్సవాలు ఘనంగా జరుపుతున్న ఆలయ కమిటీని అభినందించదగ్గ విషయమని,గ్రామాన్ని ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కేళంగి హరినాథ్,కోటిలింక శివ,కందా గోవిందు, ఓరుగంటి పూసలు,రవణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ భువనగిరి మండల అధ్యక్షులుగా కొండాపూర్ శ్రీను



భువనగిరి డిసెంబర్ 16 ప్రజాక్షేత్రం


తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ భువనగిరి మండల అధ్యక్షులుగా కొండాపూర్ శ్రీనును నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ సోమవారం నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ నన్ను ఉద్యమకారుల జేఏసీ భువనగిరి మండల అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు ఉద్య మకారులకు రావలసిన హక్కుల కోసం పని చేస్తానని అన్నారు


# ఇల్లు నిర్మాణానికి అనుమతులు ఉన్న ఇంటి నిర్మాణం పనులను అడ్డుకుంటున్న

- పంచాయతీ కార్యదర్శి టి. సంపత్ కుమార్ పై చర్యలు తీసుకోవాలి.
- ప్రజావానిలో ఫిర్యాదు చేసిన దర్శన్ యాదవ్.


కొండాపూర్ ప్రజాక్షేత్రం డిసెంబర్ 16

మండల పరిధిలోని సైదాపూర్ గ్రామంలో ఇంటి నిర్మాణానికి గతంలో అనుమతులు తీసుకొని ఇంటి నిర్మాణం పనులు సాగిస్తున్న దర్శన్


గ్రామ పంచాయతి కార్యాలయము, గ్రా. సైదాపూర్
మండలం: కొండాపూర్, జిల్లా మెదక్,
చింతకుంట రామా గౌడ్
సర్పంచ్
సెల్: 9440080035
తేది.04-01-201


To,
The Honble collector
Sangareddy Dist
Respected sir/Madam,
sub: Complaint against village secretory saidapur village Kondapur mandal.
I. A. Darshan Yadav S/o Malliya Yadav R/o saidapur village Kondapur Mandal
I humbly submit that I am constructing my own house on my open plot avail all respective permission and paying all the taxes
Despite of having constructing permission saidapur village secretory sir with illetration stopping my house construction work.
I humble request to your good self authority take disiplinery action against saidapur village secretary and kindly dired him to not to interfiar in my house construction work.
Enclose 1) Grampanchayat taxes reciept & 2) permission copy 3) judgement copy.
Your's faithfully
A. Darshan Yadav
9959808040
PV-87
16-12-24

యాదవ్ ఇంటి నిర్మాణాన్ని ఆపుతున్న పంచాయతీ కార్యదర్శి టి. సంపత్ కుమార్ పై చర్యలు తీసుకోని తన ఇంటి నిర్మాణం పనులు సాగేలా చూడాలనీ సైదాపూర్ గ్రామనికి చెందిన దర్శన్ యాదవ్ సోమవారం సంగారెడ్డి కలెటక్టరేట్ ప్రజావాణిలో ఆడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇంటి నిర్మాణం పనులుచేస్తుండగా నిత్య వచ్చి మేస్త్రీ లను, లేబర్ లను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని అధికారులకు విన్నవించారు. సైదాపూర్ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకొని ఇంటీ నిర్మాణం సాగే లా చూడాలని ప్రజావానిలో కోరారు. ఈ సందర్భంగా బాధితుడు దర్శన్ యాదవ్ మాట్లాడుతూ 2019లో బిల్డింగ్ పనులు స్లాప్ వేసి ఆర్థికంగా ఇబ్బంది ఉండడంతో ఇల్లు పనులు ఆపడం జరిగిందన్నారు. డబ్బులు సమకూర్చుకొని మిగిలిన


గ్రామ పంచాయతి కార్యాలయము - సైదాపూర్
మం॥ కొండాపూర్, జిల్లా సంగారెడ్డి.
నెం. 285
1. ఇంటిపన్ను 432 432
2. లైబ్రరి సెస్సు
3. లైటింగ్ పన్ను
4. నీటి పన్ను
6. డ్రైనేజి పన్ను
7. వృత్తి పన్ను
9. లైసెన్సు ఫీజు
10. నిర్మాణ ఫీజు
11. సర్టిఫికేట్ ఫీజు
12. చెత్త సేకరణ
13. ఇతరములు
మొత్తము రూ॥ 432
బిల్ కలెక్టరు
Panchayath Secretary

ఇల్లు పనులు కొనసాగిస్తుంటే అనుమతులు ఉన్న లేదని పంచాయతీ సెక్రెటరీ అడ్డుకొని నానా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం నుండి 15 20 సార్లు కాల్ చేసినప్పటికీ పంచాయతీ సెక్రటరీ స్పందించడం లేదన్నారు.

**పంచాయతీ కార్యదర్శి వివరణ**

ఇల్లు నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవు. మండల అధికారుల దృష్టికి తీసుకుపోలే. కోర్టు కేసు ఉన్నందున పనులు నిలిపివేసి నోటీస్ ఇవ్వడం జరిగిందని అన్నారు.

## దేవర్ష్ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ, జ్యోతుల నెహ్రూ






ప్రత్తిపాడు డిసెంబర్ 16 (ప్రజాక్షేత్రం ప్రతినిధి)

కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన దేవర్ష్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ,వరుపుల సత్యప్రభలకి హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ అంజి నాయక్,డాక్టర్ విజయఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ,జ్యోతుల నెహ్రూలు దేవర్ష్ హాస్పిటల్ ప్రారంభించి జ్యోతి ప్రజల్వన చేసారు .ఐసీయూ,క్యాజువాలిటీ,జనరల్ వార్డు,ఆపరేషన్ థియేటర్ తదితర విభాగాలను నాయకులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు సత్యప్రభ,నెహ్రూలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి సదుపాయా లతో, ఆధునాతన పరికరాలతో ఈ ప్రాంతంలో హాస్పిటల్ నిర్మిం చడం సంతోష దాయకమని అన్నారు. ప్రజలందరికీ అందు బాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యేలు యాజమాన్యానికి సూచించారు. ఈ సందర్భంగా హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ విజయ,డాక్టర్ అంజి నాయక్ మాట్లాడుతూ మా హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు తక్కువ ఖర్చులతో అందు బాటులో ఉంటాయని,గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా దేవర్ష్ హాస్పటల్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు,ప్రముఖ రాజకీయ నాయకులు విచ్చేసి వారికి శుభాకాంక్షలు తెలియచేసారు.

## అయాన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం ప్రారంభించారు

చౌటుప్పల్ డిసెంబర్ 16(ప్రజాక్షేత్రం)

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అయాన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం 7 ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ గౌరవ శ్రీ వెన్ రెడ్డి రాజు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ..రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని... ప్రతిరోజూ రక్తం అవ సరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురౌతున్నారని, తల సేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు గానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొంద వచ్చన్నారు. రక్త దానంపై అపోహలు వీడాలన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు



గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, కౌన్సిలర్ ఎం డి బాబా షరీఫ్, కొయ్యడ సైదులు, షాదిఖాన చైర్మన్ ఎం డి కరీం, మాజీ సర్పంచిపాశంసంజయ్‌బాబు,కంచరకుంట్లరాంరెడ్డి పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించిన అక్క తమ్ముడు

విశాఖ ఉత్తర నియోజకవర్గం, డిసెంబర్ 16 (ప్రజాక్షేత్రం):

పోర్టు స్టేడియంలో జరిగిన క్రీడల్లో ఒకే కుటుంబంలో అక్క తమ్ముడు ప్రతిభ కనబరిచారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆదివారం సాయంత్రం ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ క్రీడల్లో 13 ఏళ్ల వయసు కేటగిరీలో మల్కాపురం కె.వి.1 పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న సాద్విక మరియు శ్రీహరిపురం ఏవీకే పాఠశాలలో ఎయిత్ క్లాస్ అభ్యసిస్తున్న విహాన్ నిర్వహించిన క్రీడ పోటీల్లో బంగారు మరియు బ్రాంజ్ మెడల్ సాధించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ చదువులోనే కాదు క్రీడల్లో కూడా విద్యార్థులు పాల్గొనాలని తమకు నచ్చిన క్రీడ ఇష్ట పూర్వకంగా పాల్గొన్నప్పుడే విద్యార్థి నైతిక స్థితి మెరుగుపడుతుందని పిల్లలు ఎదుగుదలకు దోహదపడుతుందని తెలియపరిచారు.




## ఏపీ ఎస్సీ,ఎస్టీ సెల్ హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్‌గా జాలరి వీరభద్రరావు




ఏలేశ్వరం డిసెంబర్ 16 ( ప్రజాక్షేత్రం ప్రతినిధి)

కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం,జోనల్ కార్యవర్గం మరియు ఉమెన్ సెల్ సౌత్ ఇండియా కార్యవర్గ సభ్యులు కలిసి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎస్సీ,ఎస్టీ సెల్ హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంటుగా జాలరి వీరభద్ర రావుని ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెసిడెంట్ వీరభద్రరావు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ హక్కులు,నిబంధనలు గురించి ప్రజలకి అవగాహన సదస్సులు ద్వారా తెలియజేస్తానన్నారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు కూడా ప్రతి జిల్లాలోని జరిగే కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎస్సీ ఎస్టీ సెల్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంటుగా నియమితులైన వీరభద్ర రావుని సన్మానించిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు.

## క్రీడాకారులకు కబడ్డీ,వాలీబాల్ కిట్లు

- అందజేసిన ప్రశాంత్ గౌడ్.



కొండాపూర్ ప్రజాక్షేత్రం డిసెంబర్ 16

జిల్లా స్థాయి సీఎం కప్ పురస్కరించుకొని నేడు సంగారెడ్డి లోని అంబేద్కర్ స్టేడియం లో నిర్వహించిన కొండాపూర్ మండలం నుంచి జిల్లా స్థాయిలో పోటీలో పాల్గొంటున్న తోగర్ పల్లి క్రీడాకారులను కలిసి వారికీ గౌరీ రెడ్డి అనంత్ రెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సంగారెడ్డి సెక్రటరీ గారితో కలిసి ప్రశాంత్ గౌడ్ అభినందనలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉదేశించి ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజులో తోగర్ పల్లి గ్రామం లో ఆటలకు పూర్వ వైభవం తీసుకొచ్చే విదంగా స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహిస్తామని అంతే గాక యువజన సంఘాల ను బలోపేతం చేసి దానికి తగిన నిధులు అందజేస్తాం అని హామీ ఇచ్చారు క్రీడా ప్రాంగణం ఏర్పాటు ప్రతి సంవత్సరం మండల జిల్లా స్థాయి టోర్నమెంట్ లు నిర్వహించి మన గ్రామ పేరుని రాష్ట్ర స్థాయిలో తీసుకోపోయే విదంగా క్రీడాకారులను ప్రోత్సహించి వారికి అన్ని విషయలో పూర్తి సపోర్ట్ అందిస్తమని హామీ ఇచ్చారు ఇట్టి కార్యక్రమం లో క్రీడాకారులు సురేష్ హరీష్ సోహెల్ అజ్జు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
మంగళవారం 17 డిసెంబర్ 2024

# విశాఖ వేదికగా యథేచ్ఛగా రేషన్ బియ్యం రవాణా

- అక్రమ రవాణాలో అధికార పార్టీ ముఖ్యనేత బంధువు
- బియ్యం అక్రమ రవాణాకు అధికార పార్టీ అండదండలు
- వారి కనుసన్నల్లోనే విదేశాలకు బియ్యం ఎగుమతులు
- మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఫైర్
- విశాఖలో మంత్రి తనిఖీ చేసిన బియ్యం చైనాకు ఎగుమతి
- 10,600 టన్నుల తరలింపులో టీడీపీ ముఖ్యులు
- ఆ వివరాలు మంత్రి వెల్లడిస్తారా? మమ్మల్ని చెప్పమంటారా?.
- ప్రజల దృష్టి మరల్చడానికే మా పార్టీపై నిందలు
- ప్రెస్‌మీట్‌లో తేల్చి చెప్పిన కరణం ధర్మశ్రీ

**విశాఖపట్నం, డిసెంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

విశాఖ పోర్టు వేదికగా రేషన్ బియ్యం అక్రమ తరలింపులో కూటమి నాయకుల హస్తం ఉందని వైయస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆరోపించారు. విశాఖలో మంత్రి నాదెండ్ల మనోహర్ విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ (వీసీటీపీఎల్)లో తనిఖీ చేసి పక్కనే ఉన్న రెండు వేర్‌హౌజ్‌లు ఎందుకు వదిలేశారని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ ముఖ్యనేత బంధువుది కావడం వల్లే వాటిలో తనిఖీలు చేయలేదా అని నిలదీశారు. వెంటనే ఆ వేర్‌హౌజ్‌ల వివరాలు వెల్లడించాలని విశాఖలో మీడియాతో మాట్లాడిన కరణం ధర్మశ్రీ డిమాండ్ చేశారు.

**కరణం ధర్మశ్రీ ప్రెస్‌మీట్ పాయింట్స్:**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఆరు నెలల్లో ప్రజలను ఉద్ధరించింది శూన్యం. ప్రతి దానికీ గత ప్రభుత్వాన్నే నిందిస్తూ, తమ వైఫల్యాలు కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. విశాఖ పోర్టు నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆరోపణలు.. కేవలం వైయస్సార్‌సీపీ మీద బురద చల్లడానికి చేస్తున్న దుష్ప్రచారం. నిజానికి ఈ విషయంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు యథేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా చేస్తుంటే, వారు చెప్పినట్టు ఒక్కరి మీదనైనా ఉక్కుపాదం మోపారా?. ఆరోజు కాకినాడ పోర్టుకి తనిఖీకి వెళ్లిన మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ మంత్రికి చెందిన షిప్‌ను తనిఖీ చేయకుండా ఎందుకు వదిలేశారు?. బియ్యం అక్రమ రవాణా చేసే వారి తాట తీస్తామన్న ఆయన మాటలన్నీ తాటాకు చప్పుళ్లే. అవన్నీ కాలయాపన కోసం చేస్తున్న డ్రామాలే. విశాఖ నుంచి అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు రవాణా చేస్తున్నట్లు నిరూపించడానికి మేము సిద్ధం. బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న టీడీపీకి అనుకూలమైన వ్యక్తుల వివరాలన్నీ మాకు తెలుసు. అలాంటిది ప్రభుత్వం తన యంత్రాగంతో విచారణ జరిపించి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?. విశాఖపట్నం పోర్టు అథారిటీ (వీపీఏ)కు అనుబంధంగా విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ (వీసీటీపీఎల్) పని చేస్తోంది. ఇక్కడి నుంచే వివిధ దేశాలకు ఎగుమతి దిగుమతులు జరుగుతుంటాయి. కంటైనర్ కార్గోకు సంబంధించి కంటైనర్ ఫ్రీట్ స్టేషన్లు (సీఎఫ్ఎస్) ఉంటాయి. ఈనెల 9న మంత్రి నాదెండ్ల సీఎఫ్ఎస్‌లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడి బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిందని, అందుకే వెంటనే దాన్ని సీజ్ చేయాలని ఆదేశించారు. కానీ పక్కనే ఉన్నమరో రెండు వేర్‌హౌజ్‌లను మాత్రం పట్టించుకోకుండా వదిలేశారు. నిజానికి అక్కడే కోట్ల విలువైన వేల టన్నుల రేషన్ బియ్యం ఉంది. ఆ విషయం తెలిసే, మంత్రి అక్కడికి వెళ్లలేదు బ్రోకర్ సంస్థలతో కుమ్మక్కై, అది పీడీఎస్ బియ్యం అని తెలిసినా తనిఖీ చేయకుండా వెళ్లిపోయారు. దీని వల్ల బియ్యం అక్రమ రవాణాకు ప్రభుత్వ పెద్దలే కవచంలా దగ్గరుండి ప్రోత్సహిస్తున్నట్టు అర్థమైపోతోంది.బియ్యం అక్రమ రవాణాలో మంత్రి సామాజికవర్గానికి చెందిన వ్యక్తి విశాఖలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన ద్వారా రేషన్ బియ్యాన్ని సీఎఫ్ఎస్‌కి పంపించి యథేచ్ఛగా కంటైనర్లు దేశం దాటిస్తున్నారు. టీడీపీ సానుభూతిపరుడిగా ఉండి షిప్పింగ్ వ్యవస్థను శాసించే స్థాయిలో ఉన్న ఆ వ్యక్తి ఇప్పటికే 60 కంటైనర్లలో బియ్యం తరలించగా, మరో 110 టన్నులు తరలిస్తున్నారు. మొత్తం 10,600 టన్నుల బియ్యం దేశం దాటిస్తున్నారు. మరో వారంలో 90 కంటైనర్లలో బియ్యం తరలించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కాగా, ఈనెల 9న 483 టన్నుల బియ్యాన్ని సీజ్ చేయాలని ఆదేశించిన మంత్రి, 48 గంటల్లో దానికి సంబంధించిన డాక్యుమెంట్లు, బిల్లులు సమర్పించాలని కోరినా, ఇప్పటికీ దానిపై ఎలాంటి స్పందన లేదు. ఇంత అడ్డగోలుగా బియ్యం అక్రమ తరలిస్తున్న విషయం మాలాంటి వారికే తెలుస్తున్నప్పుడు మంత్రిగా అధికారం చెలాయిస్తున్న వ్యక్తికి ఎందుకు తెలియడం లేదు?. వేల కోట్ల విలువ చేసే బియ్యం మీ కనుసన్నల్లో విదేశాలకు అక్రమంగా తరలిపోతుంటే మామీద ఆరోపణలు చేయడం సబబేనా? ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రేషన్ బియ్యం అక్రమ తరలింపును అడ్డుకోవాలని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కోరారు.

## 18 నుండి "విభూతి యోగం"

- ప్రవచనాలు బోధన...
- వెల్లడించిన వేదాంత ఇనిస్ట్యూట్ ప్రతినిధులు..



**విశాఖపట్నం, డిసెంబర్ 16(ప్రజాక్షేత్రం):**

వేదాంత ఇన్స్టిట్యూట్ విశాఖపట్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు భగవద్గీత పదవ అధ్యాయము ప్రవచనాల ఉపన్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ సత్యానంద తెలిపారు. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ డాక్టర్ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో జరగనున్న ఈ కార్యక్రమం పూర్తిగా ఉచితమన్నారు. ప్రతిరోజు సాయంత్రం 6:30 నుండి సాయంత్రం 7:45 వరకు జరుగు తుందని వెల్లడించారు. యోగా సుప్రీం మేనిఫెస్టేషన్ (వుభూతి యోగం) మీద ఇంగ్లీషులో జరుగు ప్రవచనాలు 42 శ్లోకాలతో ముడిపడి ఉన్నాయ న్నారు. స్వామి పార్థసారథి శిష్యురాలైన సుశీలాజీ పై ప్రవచనాలు బోధించను న్నారన్నారు. ఆమె గత మూడు దశాబ్దాలుగా ప్రాచీనకాల వేదాంత శాస్త్రాన్ని అభ్యసిస్తూ ఎన్నో పరిశోధనలు చేశారన్నారు. మన భారతదేశ సనాతన ధర్మం లో అతి ముఖ్యమైన భగవద్గీత గురించి విద్యార్థి దశ నుండే తెలుసుకోవాల న్నారు. మరిన్ని వివరాలకు %షషష. ఎవఝుత్ష్రు షశీతీశ్రీఎ.శీతీస్త్ర% ద్వారా తెలుసుకోవచ్చునని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రతినిధులు హరినాథ్ రాజు, రావు పాల్గొన్నారు.

## ఆంధ్రా మెడికల్ కాలేజీ విద్యార్థి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య శాస్త్ర విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ జట్టులో ఎంపిక



**విశాఖపట్నం, డిసెంబర్ 16(ప్రజాక్షేత్రం):**

ఆంధ్రా మెడికల్ కాలేజీ 2019 బ్యాచ్ (హౌస్ సర్జన్) విద్యార్థి శ్రీ జె. వి. రామంజనేయులు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య శాస్త్ర విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ జట్టులో ఎంపికయ్యారని మేము ఆనందంతో తెలియజేస్తున్నాము. ఆయన, 2024 డిసెంబర్ 21 నుంచి 28 వరకు కేరళలోని కాలికట్ విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షిణ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనబోతున్నారు.ఈ సందర్భంగా, ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి. బుచ్చిరాజు మరియు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎమ్. ఎస్. ఎన్. పట్రుడు శ్రీ జె. వి. రామంజనేయులు ని వారి ఎంపిక కోసం అభినందించారు. ఈ విజయం మా కాలేజీ మరియు మెడికల్ విద్యార్థులకు ఒక గర్వకారణంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా, రాబోయే వైద్య విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ వార్త మరియు ఫోటోను మీ గౌరవనీయమైన ప్రచురణలో ప్రచురించాలని మేము అభ్యర్థిస్తున్నాము.శుభాకాంక్షలతో,(డాక్టర్ ఎమ్. ఎస్. ఎన్. పట్రుడు)ఫిజికల్ డైరెక్టర్, ఆంధ్రా మెడికల్ కాలేజీ.

## జర్నలిస్టుల క్రీడలు అభినందనీయం

- ఘనంగా ప్రారంభమైన వైజాగ్ మీడియా క్రికెట్ టోర్నీ



**డాబాగార్డెన్స్, డిసెంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

సమాజ సేవలో నిరంతరం బిజీగా గడుపుతూనే మరోవైపు జర్నలిస్టుల క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమని జీవీఎంసీ స్పోర్ట్స్ ఆఫీసర్ ఇ. ఎ.అప్పలరాజు అన్నారు. విశాఖ మీడియా క్రికెట్ టోర్నీ సోమవారం జీవీఎంసీ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలోఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అప్పలరాజు మాట్లాడుతూ ప్రతి యేటా జర్నలిస్టులు క్రికెట్ పోటీలు నిర్వహించుకోవడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దేహదారు ద్యము లభిస్తుంది అన్నారు. జీవీఎంసీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గౌరవ అతిథిగా హాజరైన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ జర్నలిస్టుల క్రికెట్ టోర్నీ ఈ నెల 22 వరకు కొనసాగుతుందని ప్రతి. ఒకరు క్రీడా స్ఫూర్తిని. అవలంబించాలన్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా అందరు సరదాగా టోర్నీలో పాల్గొనాలని కోరారు. జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తున్నట్లు శ్రీను బాబు చెప్పారు. ఈ టోర్నీ నిర్వాహకులు గాజుల గురు ప్రసాద్. కె.మదన్ తదితరులు పాల్గొన్నారు. మొదటిగా టాస్ గెలిచిన వీడియో జర్నలిస్టులు 12ఓవర్లకు 148/3 చేయగా ఫొటో జర్నలిస్టులు 12 ఓవర్లకు 78/4 చేశారు. విజేతలుగా వీడియోజర్నలిస్టులు సెమి ఫైనల్స్ కు చేరుకున్నారు

## విశాఖ జిల్లాలో ఏ.పీ.ఎం.ఎఫ్ మహిళా కార్యవర్గం




**విశాఖపట్నం, డిసెంబర్ 16(ప్రజాక్షేత్రం):**

ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం. లత ఆధ్వర్యంలో (%ూూవీఖీ%) మహిళా కార్యవర్గం ఎన్నుకోబడింది .. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు మాట్లాడుతు సమాజంలో సామాన్య మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఏపీ ఎమ్ ఎఫ్ మహిళా కార్యవర్గానికి తెలియజేస్తే తక్షణ పరిష్కారం జరుగుతుందని. ఇంతవరకు ఏ జిల్లాలో లేని విధంగా మహిళ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని... వారికి సముచిత స్థానం కల్పించడానికి... సమస్యలపై పోరాటం చేయడానికి మహిళా జర్నలిస్టులు ఏమాత్రం తక్కువ కాదని.... అనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యవర్గం ఎన్నుకోబడినది ... మహిళలందరూ ఫెడరేషన్ అభివృద్ధికి కృషి చేయాలని... జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా సభ్యులందరూ కలిసి పోరాడాలని.. అందరూ కలిసి మెలిసి ఉండాలని తెలియజేస్తూ కార్యవర్గంలో ఎన్నికైన మహిళా జర్నలిస్టులకి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చక్రవర్తి, సురేష్, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, మరియు మహిళా జర్నలిస్టులు పాల్గొన్నారు... విశాఖ జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులు అధ్యక్షు రాలుగా వరలక్ష్మి, కార్యదర్శిగా అనుపమ యాదవ్, ఉపాధ్యక్షురాలుగా మీనా, సహాయక కార్యదర్శిగా ఉమా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శారా, కార్య వర్గ సభ్యులుగా విజయ,రేణుక, ,జయశ్రీ, ,నిషా,,శైలజ,, రషీదా భేగం ని ఎన్నుకోవడం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ంది...

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**చండూర్ డిసెంబర్ 16(ప్రజాక్షేత్రం)**



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో దుబ్బగూడెం నుంచి ఉడుతలపల్లి వరకు మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను చండూరు కాంగ్రెస్ అధ్యక్షుడు ఓంకారం ప్రారంభించారు. ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కావలి ఆంజనేయులు, గంట తుశయ్య, కావలి శ్రీను, సీముల భీమయ్య, సింగం కృష్ణ, కారిగు అంజయ్య, పుల్కారం కృష్ణయ్య, బొమ్మరిల్లు నాగేష్, బుషిపాక శంకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో దివ్యాంగులకు ఉపకరణాల గుర్తింపు శిబిరాలు

- డిసెంబర్ 19, 20, 21 తేదీలలో శిబిరాలు ఏర్పాటు
- దివ్యాంగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.



**విశాఖపట్నం, డిసెంబర్ 16(ప్రజాక్షేత్రం):**

దివ్యాంగులు, వయోవృద్ధుల సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరాలను ఈనెల 19 నుండి 21వ తేదీ వరకు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు అందించేందుకు మూడు అసెంబ్లీ నియోజవర్గాల పరిధిలో గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో గుర్తించిన వారికి అవసరమైన పరికరాలను భారత ప్రభుత్వం గుర్తించిన హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం ఆలిమ్‌కో ద్వారా సరఫరా జరుతుందన్నారు. ఈనెల తేది 19 న భీమిలి నియోజకవర్గంలో రెడ్డిపల్లి జెడ్పీ హై స్కూల్ ఆవరణలో , 20 న విశాఖ సౌత్ నియోజకవర్గం పరిధిలో నీలమ్మ వేపచెట్టు వద్ద ఉన్న ఎం.జి.ఎం హై స్కూల్‌లో, 21 న విశాఖ వెస్ట్ పరిధిలో పాత పోస్ట్ ఆఫీస్, క్వీన్ మేరీ హై స్కూల్ వద్ద ఈ శిబిరాలు నిర్వహించబడునని పేర్కొన్నారు. వీల్ చైర్, చంక కర్రలు, కాలిపర్స్, స్మార్ట్ కేన్/చేతి కర్ర, బ్రెయిలీ కిట్, స్మార్ట్ ఫోన్స్, శ్రవణ యంత్రాలు తదితర పరికరాలు అందజేస్తామన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే శిబిరాలకు సదరం ధ్రువీకరణపత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫొటోలు, యూడీఐడీ కార్డు జిరాక్స్‌ను తీసుకుని రావాలన్నారు. జిల్లాలో గల దివ్యాంగులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీఆర్‌ఎస్ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం పారిపోయింది

- సబితా ఇంద్రారెడ్డి



**హైదరాబాద్ డిసెంబర్ 16(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో 1913 జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూళ్లున్నాయని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. స్కూళ్లలో జీరో ఎన్‌రోల్‌మెంట్‌పై చర్చించాలని కోరామని అన్నారు. విద్యాలయాలపై తమ ప్రశ్నను చర్చకు అనుమతించలేదని పేర్కొన్నారు. గురుకులాలు అంటే ఈ ప్రభుత్వానికి కేసీఆర్‌నే కనిపిస్తున్నారని తెలిపారు.కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో 5 లక్షల మంది చదువుతున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో ఈ ఏడాది 2 లక్షల మంది తక్కువగా చేరారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. కేవలం 10 మంది విద్యార్థులున్న దాదాపు 4 వేల స్కూళ్లు ఉన్నాయని చెప్పారు. 10 మందికి లోపు విద్యార్థులున్న స్కూళ్ల టీచర్లను వేరే చోటికి బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. దాదాపు 6 వేల స్కూళ్లు మూసివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు.కేసీఆర్ హయాంలో విద్యార్థులకు మార్నింగ్ బ్రేక్‌పాస్ట్ ఇచ్చామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ ఎత్తిసిందని అన్నారు. విషాహారం, కుక్క, పాము కాట్లతో గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై అసెంబ్లీలో బీఆర్ఎస్ అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం పారిపోయిందని అన్నారు. అటు అసెంబ్లీలో.. ఇటు బయట ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదని విమర్శించారు. మేం స్కూళ్లకు వెళ్లి చూస్తామంటే కూడా అనుమతించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా రంగ ం నిర్వీర్యమైందని పేర్కొన్నారు.

విద్యా రంగానికి సంబం ధించి కాంగ్రెస్ 20 హామీలు ఇచ్చిందని తెలిపారు. కానీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని చెప్పారు. మూసి వేయాలని చూస్తున్న స్కూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**కొండాపూర్ ప్రజాక్షేత్రం డిసెంబర్ 16**

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మల్కాపూర్ గ్రామ శివారులోని కిష్టయ్య గూడెం చౌరస్తా వద్ద సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే సదాశివపేట మండలం నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన వెండి కోలు రాహుల్ తండ్రి మల్లయ్య. వయస్సు 20 సంవత్సరాలు. అనే వ్యక్తి సోమవారం ఉదయం 7 గంటల సమయంలో వాళ్ల ఇంటి నుండి టి ఎస్ 15ఈ డి 9828 నెంబరు గల మోటార్ సైకిల్ పై తన అక్కను సంగారెడ్డిలో దించి రావడానికి వెళ్తుండగా మార్గమధ్యంలో కిష్టయ్య గూడెం చౌరస్తా వద్ద సంగారెడ్డి వైపు నుండి వస్తున్న టి ఎస్ 07 యూ ఈ 3587 నెం.గల లారీ యొక్క డ్రైవర్ లారీని అజాగ్రత్తగా నడుపుతూ వెనక నుండి మోటార్ సైకిల్ ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో రాహుల్ కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాహుల్ తండ్రి అయిన మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొండాపూర్ ఎస్ ఐ హరి శంకర్. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తుక్కుగూడ కార్యాలయంలో
## యూత్ కాంగ్రెస్ సంబురాలు



**మహేశ్వరం, డిసెంబర్ 16,(ప్రజా క్షేత్రం):**

దళితులకు అసైన్డ్, సీలింగ్ భూములు ఇచ్చిన ఘనత మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.ఇటీవల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా క్యారగారి శ్రీధర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కేఎల్ఆర్ ను యూత్ కాంగ్రెస్ నాయకులు తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కలిసి సన్మానించారు.భవిష్యత్ రాజకీయాల్లో యువరక్తం నింపేందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కిచ్చెన్న తెలిపారు. ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుని ప్రభుత్వానికి, పార్టీకి వారధిగా పని చేయాలని యూత్ కాంగ్రెస్ నేతలకు లక్ష్మారెడ్డి సూచించారు. అన్ని వర్గాలతోపాటు ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా రాజకీయ అవకాశాలు, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక సమానత్వం, రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్సే అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు కేఎల్ఆర్.పార్టీ ఇచ్చిన పదవిని బాధ్యతగా భావించి యూత్ కాంగ్రెస్ బలోపేతం చేస్తామని నూతన ఎస్సీ సెల్ అధ్యక్షులు క్యారగారి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వరుణ్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభన్ యాదవ్, కొంతం సందీప్, మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూరు రాజు సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఫిలిం సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యురాలిగా శాలిని జాదవ్



**శంకర్ పల్లి డిసెంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా శాలిని జాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ సమాచార శాఖ రాష్ట్ర రీజినల్ అధికారి షిఫాలీ కుమార్ ఆమెకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శాలిని జాదవ్ మాట్లాడుతూ మహిళల కోసం చేసిన సేవలను గుర్తించి ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని ఆమె పేర్కొన్నారు. ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా జనహితం కోరే సినిమాలు రూపొందే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. తాను మహిళల కొరకు చేస్తున్న సేవలకు తన భర్త ఎంతో సహకారం అందిస్తున్నారని అన్నారు. ఈ పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను
## ప్రారంభించిన గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎల్లయ్య

- సర్వేలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పూర్తిచేస్తాము



**శంకర్ పల్లి డిసెంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

మోకిల మరియు కొండకల్ గ్రామాల్లో గ్రామపంచాయతీ సెక్రటరీ ఎల్లయ్య ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను సోమవారం ప్రారంభించారు. మోకిల మరియు కొండకల్ గ్రామా లలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. అనంతరం ఎల్లయ్య మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముఖ్యంగా దళిత బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే వసతిని కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకంను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు గృహాల నిర్మాణం చేపట్టబడుతోంది. ముఖ్యంగా, ఈ పథకం నడపడానికి బలమైన మద్దతు ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రాముఖ్యతనిచ్చారు. ఈ పథకం ద్వారా దళితులు, బీసీలు, మైనారిటీలు, గిరిజనులు వంటి పేద వర్గాలకు గృహ నిర్మాణం అందించటం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచటం లక్ష్యంగా ఉంది అని అన్నారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎల్లయ్య, సంతోష్, రాణి , తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు

- కాంగ్రెస్ పాలనలో ఒక్కరూపాయి కూడా ఇవ్వడం లేదు
- కాంగ్రెస్ నిర్లక్ష్యంతో కుంటుపడుతున్న గ్రామాలు, పట్టణాలు
- చిన్నచిన్న బిల్లులు చెల్లించటానికి కూడా కాంగ్రెస్ పేచీ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



**హైదరాబాద్, డిసెంబర్ 16 ప్రజాక్షేత్రం:**

బీఆర్ఎస్ పాలనలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చామని మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు అన్నారు. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వడం లేదని విమర్శించారు. గ్రామపంచాయతీలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణ పల్లెలకు పోతే చికన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థాయికి పరిస్థితి వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనినిబట్టి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు తెలిసిపోతున్నదని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో భాగంగా సర్పంచులకు పెండింగ్ బిల్లులపై హరీశ్‌రావు ప్రశ్నలేవనెత్తారు. దీనికిగాను మంత్రి సీతక్క సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బిల్లులు రూ.691 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. దీనిపై హరీశ్‌రావు మాట్లాడుతూ.. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు, కానీ చిన్న కాంట్రాక్టర్లకు సంవత్సరకాలం నుంచి 691 కోట్లు నిధులు ఇవ్వకుండా సర్పంచులు, ఎంపీటీసీలను ప్రభుత్వం గోస పెడుతున్నదని విమర్శించారు. చివరికి వారు గవర్నర్, మంత్రులను కలిసి మొరపెట్టుకున్నారని అయినా లాభం లేదని చలో అసెంబ్లీకి పిలుపునిస్తే వారిని అరెస్టు చేస్తున్నారని చెప్పారు. ‘బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ పల్లెలు అద్భుతంగా కేసీఆర్ నాయకత్వంలో తీర్చిదిద్దబడ్డాయి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చాం. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వకపోవడంతో ఈ సమస్య వచ్చింది. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీయల అవార్డులను ప్రకటిస్తే వాటిలో టాప్ 20లో 19 తెలంగాణ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఆ రకంగా పల్లెలలను చేశాం. ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టరు, ట్యాంకరు, ట్రాలీ, నర్సరీ, డంప్‌యార్డ్, వైకుంఠధామం పెట్టి తెలంగాణ పల్లెలను దేశానికి ఆదర్శంగా నిలిపాం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల కావడం లేదు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈజీఎస్ నిధులు, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను దారిమళ్లించారు. జీపీ జనరల్ ఫండ్స్.. వాళ్ల డబ్బులు వాళ్లు ఖర్చుపెట్టుకోవడానికి ఆర్థికశాఖ క్లియరెన్స్ ఇవ్వకపోవడంతో చెక్కులు పాసవకపోవడంతో నేడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. అప్పులు చేసి, బంగారం కుదవపెట్టి పనిచేస్తే బిల్లులు ఇవ్వరా?.ఒక్క నవంబర్ నెలలో బడా కాంట్రాక్టర్లకు రూ.1200 కోట్ల బిల్లులు ఇచ్చారు. రూ.5 లక్షలు, రూ.10 లక్షల పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల బిల్లులను చెల్లించకుండా పగబట్టి, కక్షతో వారిని ఇబ్బంది పెడుతున్నారు. గ్రామ పంచాయతీలకు క్రమంతప్పకుండా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో తెలంగాణకు పోతే చికన్‌గున్యా వ్యాధులు వస్తున్నాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థితికి పరిస్థితి తీసుకొచ్చారు. దీనిని బట్టి పల్లెలను కాంగ్రెస్ సర్కార్ ఏవిధంగా నిర్లక్ష్యం చేసిందో అర్థమవుతుంది. ఇది మన రాష్ట్రానికే కాదు, మన దేశానికే అవమానం. మీ పాలన ఈ విధంగా ఉన్నది. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు దిగిపోయి తొమ్మిది నెలలైనా ఇంకా వారికి జీతాలు చెల్లించలేదు. ఒకటో తేదీన జీతాలిస్తున్నమని గొప్పగా చెబుతరు.. కానీ జెడ్పీ చైర్మెన్లకు జెడ్పీటీసీలు, ఎంపీటీలకు ఇంప్పటికీ వారికి మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. వారికి స్పష్టమైన తేదీ చెప్పాలి. పంచాయతీ ఎన్నికలలోపు వారికి జీతాలు చెల్లించాలి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రాజీవ్‌గాంధీ తెచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం, గ్రామపంచాయతీలను బలోపేతం చేస్తామన్నరు. క్రమంతప్పకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. మాజీ సర్పంచులు, జెడ్పీటీసీలకు పింఛన్లు ఇస్తామన్నరు. అవేమీ చేయకుండా కనీసం జీతాలు కూడా ఇస్తలేరు. వారి జీతాలు, పెండింగ్ నిధులను ఎప్పటిలోగా క్లియర్ చేస్తరో స్పష్టంగా చెప్పాలని’ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాగా, సర్పంచుల పెండింగ్ బిలులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు

## సచివాలయంలో ముగిసిన చంద్రబాబు, పవన్ భేటీ

- నేడు పోలవరం ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు
- పోలవరం నుంచి చంద్రబాబు రాగానే వెళ్లి కలిసిన పవన్
- సచివాలయంలో దాదాపు 40 నిమిషాల పాటు సమావేశం



**అమరావతి డిసెంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సచివాలయంలో భేటీ అయ్యారు.
ఇవాళ చంద్రబాబు పోలవరం పర్యటన ముగించుకుని రాగానే, ఆయనను పవన్ వెళ్లి కలిశారు. చంద్రబాబు, పవన్ మధ్య సమావేశం దాదాపు 40 నిమిషాల పాటు సాగింది. తన సోదరుడు నాగబాబుకు మంత్రి పదవిని ఇవ్వడంపై పవన్... సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపినట్టు తెలుస్తోంది. నాగబాబు ప్రమాణస్వీకారం అంశంపైనా చర్చించినట్టు సమాచారం. అంతేకాకుండా, కూటమి పార్టీల మధ్య కిందిస్థాయి నేతల వరకు సమన్వయం కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. తాజా రాజకీయ పరిణామాలు, మిగిలిన నామినేటెడ్ పదవులకు తుది జాబితా రూపకల్పన, ఇతర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. అంతేకాదు, సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘనవిజయం అంశం కూడా చంద్రబాబు, పవన్ మధ్య చర్చకు వచ్చింది. రాబోయే సహకార సంఘాల ఎన్నికల్లో కూడా ఇదే విధంగా సమన్వయంతో ముందుకెళ్లాలని తీర్మానించారు.

## రంగారెడ్డి జిల్లాలో విద్యార్థులు ఎక్కువ ఉన్న పాఠశాలకి ఉపాధ్యులను సర్దుపాటు చేయాలి

- జామ కుషాల్ ప్రధాన కార్యదర్శి టి అర్ టి ఎఫ్ రంగారెడ్డి జిల్లా



**శంకర్ పల్లి డిసెంబర్ 16(ప్రజాక్షేత్రం):**

జిల్లాలో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండడంతో ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్న పాఠశాలలో విద్యార్థులు తక్కువగా ఉన్నారు. కావున డిఇఓ రంగారెడ్డి జిల్లా వెంటనే జిల్లాలో వర్క్ అడ్జస్ట్మెంట్ కింద ఉపాధ్యాయులకు డిప్యూటేషన్స్ ఇవ్వాలని లేనిపక్షంలో విద్యార్థులు నష్టపోతారు ఈ సందర్భంగా ప్రభుత్వం ముందుగా రంగారెడ్డి జిల్లాలో ఉపాధ్యాయులకు రేష్నలైజేషన్ చేసి తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలల లో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్నారు. అట్టి ఉపాధ్యాయుల పోస్టులను విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలలోకి పోస్టులను సర్దుబాటు చేసినట్లయితే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అవకాశం ఉంటుంది కావున ప్రభుత్వం ఆలోచన చేసి వెంటనే సమస్యకు పరిష్కరించాలి కోరినారు. అధ్యక్షులు కొమ్ము లోకేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## డా. బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న శంకర్‌పల్లి మండల వాసి

**శంకర్ పల్లి డిసెంబర్ 16 (ప్రజాక్షేత్రం):**



డా బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు 2024 సంవత్సరమునకు గాను శంకర్ పల్లి మండల మాసానిగూడ గ్రామానికి చెందిన మాల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మన్నెగూడెం వేణుగోపాల్ ఎంపిక అయ్యారు. ఈ అవార్డు న్యూ ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 17 వ నేషనల్ కాన్ఫరెన్స్ లో భాగంగా బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ఏ) జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్, అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ చొక్కంపేట ఆంజనేయు లు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బిసి మైనారిటీల సాహిత్యాన్ని ముందు కు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి యేటా ప్రజా సామాజిక ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేసారు. ఈ సదస్సుకి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి సుమారుగా 500 మంది డెలిగేట్స్ హాజరైనట్లు తెలిపారు. అనంతరం మన్నెగూడెం వేణుగోపాల్ మాట్లాడుతూ తమను గుర్తించిన బిఎస్‌ఏ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు రావడంతో తనపై మరింత భాధ్యత పెరిగిందని, అంతే కాకుండా భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో ప్రజా ఉద్యమాలలో పోరాటం చేస్తామని తెలియజేసారు. కార్యక్రమంలో బిఎస్‌ఏ కార్యదర్శి విష్ణు వర్ధన్, బహుజన సాహిత్య అకాడమీ సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి



**ప్రత్తిపాడు,డిసెంబర్ 16 (ప్రజాకేత్రం):**

కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో నూతనంగా ప్రారంభించిన దేవర్ష్ హాస్పిటల్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు సందర్శించారు.ఈ సందర్భంగా ముదునూరి మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రత్తిపాడులో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయమన్నారు. దూర ప్రాంతాలకు వెళ్ళకుండా దగ్గరలో అత్యాధునిక పరికరాలతో డాక్టర్ విజయ డాక్టర్ అంజి నాయక్ ఆధ్వర్యంలో హాస్పటల్ ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. హాస్పటల్ అధినేత డాక్టర్ విజయ,డాక్టర్ అంజి నాయక్ దంపతులకు అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్(బంకు శ్రీను),జువ్వల దొరబాబు గారు,పోకనాటి వెంకటేశ్వరరావు,యాళ్ల ఏసు తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ స్థాయికి ఎంపికైన విమల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ క్రీడాకారులు



**శిరివెళ్ళ,డిసెంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

శిరివెళ్ళ యర్రగుంట్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గల విమల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలలో జాతీయ క్రీడ పోటీలకు ఎంపిక అయినట్లు హెచ్ఎం అన్న గ్రేస్ సోమవారం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను గాలి జనని హర్షిత, ఎం. నీషాబా, ఎం. సమీరా, ఎస్. అజరన్, జి. శాలిని, శృతిక బి. నాగ శృతిక, స్వాతి సి. సాయి సాత్విక్, పి. శివ సంతోష్, సి, సుమంత్, యం. రామ్ చర్మ, ఎంపికైన క్రీడాకారులు రాజస్థాన్ లో రాష్ట్రంలో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటారని హెచ్ఎం అన్నా గ్రేస్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పి రాజు, సుందర్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాలుగోన్నారు

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో హైదరాబాద్ ఏసిపి ప్రత్యేక పూజలు

**శంకర్‌పల్లి డిసెంబర్ 16 (ప్రజాక్షేత్రం):**



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం హైదరాబాద్ ఏసిపి విక్రమ్ దేవ్ కరుణ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ప్రధాన అర్చకులు ఏసీపీ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి ఏసీపీని స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ధనుర్మాసం ఆరుద్ర నక్షత్రం రోజున స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## హైడ్రా భయం ఇప్పుడు ప్రజల్లో లేదు : పొంగులేటి



**హైదరాబాద్, డిసెంబర్ 16(ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో హైడ్రా భయం ఇప్పుడు ప్రజల్లో లేదని, హైడ్రాపై తప్పుడు ప్రచారం జరిగినా ఇప్పుడు ప్రజలకు వాస్తవాలు తెలిశాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అప్పులపై కేటీఆర్ నిజాలు తెలుసుకోవాలని మంత్రి మండిపడ్డారు. కార్పొరేషన్ల పేరుతో చేసే అప్పులు కూడా ప్రభుత్వ ఖాతాలోకే వస్తాయనేది కేటీఆర్ తెలుసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంపై రూ.7.20 లక్షల కోట్ల అప్పు ఉందని, కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయన సభలో ఉండగా మాట్లడాలని ఉందన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకత లేదని, గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో కూడా ఇలానే ప్రచారం జరిగిందని గుర్తు చేశారు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోలేదని, ఏపీలో చంద్రబాద్ సీఎం కాగానే అక్కడికి పోతుందనేది ప్రచారం మాత్రమే అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. భూమిలేని నిరుపేద కుటుంబాలకు సంవత్సరానికి రూ.12000 ఇవ్వడంతో 15 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. సంక్రాంతికి రైతు భరోసా, ఆసరా పెన్షన్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. దీంతో రెండు, మూడు సంవత్సారాలతో పోల్చుకుంటే స్టాంప్స్ అండ్ రిజిస్టేషన్ ఆదాయం పెరిగిందని స్పష్టం చేశారు. అమరావతిలో వరదల వల్ల ఏపీకి ఇన్వెస్ట్ మెంట్ వెళ్లే పరిస్థితి లేదని, అక్కడ ఇన్వెస్ట్ మెంట్ పెట్టాలంటే భయపడుతున్నారన్నారు. ఇన్వెస్టర్స్ హైదరాబాద్, బెంగుళూరు వస్తున్నారని మంత్రి పొగులేటి మీడియా చిట్ చాట్ లో వెల్లడించారు.

## రాజ్యసభలో ఎంపీగా ఆర్ కృష్ణయ్య ప్రమాణ స్వీకారం



**న్యూఢిల్లీ డిసెంబర్ 16(ప్రజాక్షేత్రం):**

ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికైన ముగ్గురు రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం చేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య, సానా సతీష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ నుంచి ఈనెల 13న రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో బీసీ హక్కుల కోసం పోరాడిన ఆర్ కృష్ణయ్య బీజేపీ నుంచి రాజ్యసభకు వెళ్లారు. 2014 లో టీడీటీ తరుపున ఎల్బీ నగర్ ఎమ్మెల్యే గా గెలిచారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2022లో వైసీపీ నుంచి రాజ్యసభకు వెళ్లారు. ఈ ఏడాది సెప్టెంబర్ 24న రాజ్యసభకు, వైసీపీకి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆర్ కృష్ణయ్య బీజేపీ నుంచి పెద్దల సభకు వెళ్లారు. నెల్లూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త బీద మస్తాన్ రావు టీడీపీ నంచి రాజ్యసభకు వెళ్లారు. సానా సతీష్ టీడీపీ నుంచి పెద్దల సభలో నేడు ప్రమాణస్వీకారం చేశారు.

## జనసేనలోకి నటుడు మంచు మనోజ్...

- క్లారిటీ ఇచ్చిన నటుడు




**ఆళ్లగడ్డ,డిసెంబర్16(ప్రజాక్షేత్రం):**

సినీ నటుడు మంచు మనోజ్ జనసేనలో చేరబోతున్నారంటూ జరుగుతున్న ప్రచారానికి తెరపడింది. సోమవారం ఆళ్లగడ్డ వచ్చిన ఆయన దీనిపై స్పష్టత ఇచ్చారు. ప్రస్తుతానికి ఏమీ మాట్లాడలేనని అన్నారు.ఈ రోజు మా అత్తయ్యగారి జయంతి. అందుకోసమే కూతురు దేవసేన శోభను ఆళ్లగడ్డ తీసుకొచ్చాం మా కుటుంబం, సోదరులు, స్నేహితులతో కలిసి ఇక్కడకు వచ్చా ఊళ్లో ప్రతి ఒక్కరూ ప్రేమగా చూసుకున్నారు. రాయలసీమ నుంచి వచ్చిన అభిమానులకు థ్యాంక్స్” అని మనోజ్ అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో చోరీ

**హైదరాబాద్,డిసెంబర్16ప్రజాక్షేత్రం**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో భారీ దొంగతనం జరిగింది. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలోకి కొంతమంది దుండగలు చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉన్న 7.5 లక్షల రూపాయల నగదును దుండగులు చోరీ చేసినట్లు సమాచారం. ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న జైపాల్ యాదవ్ ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆయన నివాసానికి వెళ్లి పరిశీలించారు. ఈ ఘటనపై విచార చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బిఆర్ఎస్ ఖేల్ ఖతం అని తెలుసు

- అందుకే కెసిఆర్ సభకు రావడం లేదు
- మంత్రి కోమటిరెడ్డి సెటైర్లు

**హైదరాబాద్,డిసెంబర్16ప్రజాక్షేత్రం:**

ఐదుగురు ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా భట్టి విక్రమార్క రోజూ సభకు వచ్చారని.. 38 మంది ఉన్న బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ ఎందుకు రావడం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి కంటే ఎక్కువ విలువ ప్రతిపక్ష నాయకుడికి ఉంటుందన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ఖతం అవుతుంది అని కేసీఆర్ ముందే తెలుసుకొని సభకు రావడం లేదన్నారు. అసెంబ్లీ లాబీల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మళ్లీ అధికారంలోకి వస్తామన్న నమ్మకం కేసీఆర్‌కు లేదని.. అందుకే అసెంబ్లీ వస్తలేరు అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. కొడుకు , అల్లుడు , బిడ్డలను తాము పట్టించుకోమన్నారు. డీలిమిటేషన్‌లో 34 అసెంబ్లీ సీట్లు, 7 ఎంపీ సీట్లు పెరుగుతాయన్నారు. జమిలి డ్రాఫ్ట్ రెడీ అయిందన్నారు. మా సీఎం , మంత్రులు పబ్లిక్‌కి అందుబాటులో ఉంటున్నాము ప్రతిపక్ష హోదా లేకున్నా ఖర్గే, అదిర్ రంజన్ చౌదరి పార్లమెంట్‌కి వెళ్లారన్నారు. బ్జడెట్ సమావేశాల వరకు కొత్త మంత్రివర్గం రెడీ అవుతుందని ఆయన వెల్లడించారు.కాంగ్రెస్‌లో మంత్రి వర్గ విస్తరణలో ఎవరికి పదవులు అనేది ఎవరు చెప్పలేరన్నారు. ఈ విషయం పార్టీ అధిష్ఠానం, సీఎందే తుది నిర్ణయమన్నారు. పాలమూరు నుంచి శ్రీహరికి కచ్చితంగా మంత్రి పదవి.. ఇది మాత్రం చెప్పగలనన్నారు. నల్గొండలో 2018లో భూపాల్ రెడ్డిని వికలాంగుడు అనే సానుభూతితో గెలిపించారంటూ మంత్రి విమర్శించారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ ఓడారు.. నేనెంత అంటూ వ్యాఖ్యానించారు. కల్వకుర్తిలో ఎన్టీఆర్ మీద



చిత్త రంజన్ ఇంట్లో నుంచి గెలిచారన్నారు. తన మీద గెలిచేందుకు బూర నర్సయ్య రూ.80 కోట్లు ఖర్చు పెట్టారని.. అయినా తానే గెలిచానన్నారు. ప్రతిపక్ష ఎంపీగా ఎన్నో రోడ్ ప్రాజెక్టులు తీసుకొచ్చామన్నారు. గడ్కరీ నిన్న సీఎంకు చెబుతూ.. వెంకన్న నాకు చోటా బాయ్ అన్నారన్నారు.

# హైదరాబాద్‌లో ఆగని డ్రగ్స్ దందా

- మీర్‌పేట్‌లో భారీగా పట్టుబడ్డ డ్రగ్స్

**హైదరాబాద్,డిసెంబర్16ప్రజాక్షేత్రం:**

తెలంగాణ నార్కోటిక్ అధికారులు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నా.. హైదరాబాద్‌లో డ్రగ్స్ దందా మాత్రం ఆగడంలేదు. తాజాగా మీర్‌పేట్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడడం కలకలం రేపుతోంది. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేశారు టాస్క్‌ఫోర్స్ పోలీసులు. వారి నుంచి 53 కేజీల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ విక్రయానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు పోలీసులు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా రక్షణ స్వాధీనం చేసుకున్నారు ఎల్బీనగర్ జోన్ ఎస్‌వోటీ పోలీసులు. మీర్‌పేట్ పోలీసులతో కలిసి సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. ఈ తనిఖీల్లో పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు నిందుతుల నుంచి కోటి 25 లక్షల రూపాయల విలువచేసే 53.5 కిలోల పప్పీస్ట్రా డ్రగ్ సీజ్ చేశారు రాచకొండ పోలీసులు.రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం ఈజీ మనీ కోసం అలవాటు పడిన నిందితులు నార్కోటిక్ డ్రగ్స్ ను విక్రయించాలని ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా రాజస్థాన్‌కు చెందిన మంగీలాల్, బిష్ణోయ్ మంకీలాల్ దాకా రామ్ ముగ్గురు నిందితులు మధ్యప్రదేశ్‌కు చెందిన పింటూ అనే వ్యక్తి నుంచి పప్పీస్ట్రా మాదకద్రవ్యాలని తక్కువ ధరకు కొనుగోలు చేసి హైదరాబాదులో విక్రయిస్తున్నారు. పక్కా సమాచారం తెలుసుకున్న రాచకొండ ఎస్‌వోటీ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుఅయితే ఈ మాదకద్రవ్యాలను లారీలు, బస్సులు, ట్రైన్ ద్వారా నగరానికి తీసుకువచ్చి కన్స్యూమర్లకు అమ్ముతున్నారని రాచకొండ సీపీ తెలిపారు 2023లో మంకీలాల్ బిష్ణోయ్‌ను హయత్ నగర్ పోలీసులు డ్రగ్స్ కేసులో అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. ఇతనిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని సీపీ తెలిపారు. కాగా మెయిన్ పెడ్లర్ గా ఉన్న పింటూను పట్టుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా మరో ముగ్గురు నగరంలో స్థానిక రిసీవర్సుగా ఉన్నారని, వారిని త్వరలో పట్టుకుంటామని రాచకొండ సీపీ తెలిపారు. అయితే ఈ పప్పీస్ట్రాను పాలు వాటర్, ఛాయ్‌లో కలుపుకుని



తాగుతారు. మరోవైపు, ఈ కేసు ఇంకా విచారణలో ఉందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని రాచకొండ సిపి సుధీర్ బాబు వెల్లడించారు.

## మాదారం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**నవాబు పేట డిసెంబర్ 16(ప్రజాక్షేత్రం):**

ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీలు ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా సోమవారం వికారాబాద్ జిల్లా, నవాబుపేట మండలం, మాదారం గ్రామంలో వికారాబాద్ జిల్లా ఎంఎస్ పి సీనియర్ నాయకులు గుట్ట కింది రవికుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా తూముకుంట ప్రకాష్ మాదిగ, అధికార ప్రతినిధి సిహెచ్ శ్రీనివాస్ మాదిగ, ఉపాధ్యక్షులుగా టి నరసింహులు మాదిగ, సిహెచ్ శ్రీశైలం మాదిగ, ప్రధాన కార్యదర్శిగా పి రుబెన్ మాదిగ, కార్యదర్శిగా ప్రకాష్ మాదిగ, టి శ్యాం కుమార్ మాదిగ, కోశాధికారిగా



యాదయ్య, ప్రచార కార్యదర్శిగాఎం అనిల్ మాదిగ, సిహెచ్ నవీన్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా నరసింహులు మాదిగ, బాలయ్య మాదిగ, ఉదయ్ మాదిగ, అశోక్ మాదిగ, గౌరవ సలహాదారులుగా ఏ నరసింహులు మాదిగ, నాగేష్ మాదిగ, రాజు మాదిగ ను ఎన్నుకున్నారు.

## ప్రజా సమస్యల నుంచి పారిపోతున్న కాంగ్రెస్

- ఎంత తప్పించుకున్న కాంగ్రెస్ పాలనను ఎండగడతాం : జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 16 ప్రజాక్షేత్రం**

ప్రజా సమస్యల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఎంత తప్పించుకున్నా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రజలపై పడిందని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసిందని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ పేరుతో బడాబాబులకు దోచిపెట్టే కుట్రకు తెరతీసిందని ఆరోపించారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తోందని



తెలిపారు. జైలులో ఉన్న లగచర్ల గిరిజన రైతులపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండెపోటు వచ్చిన రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారని అన్నారు. లగచర్ల ఘటనపై చర్చకు కోరితే ప్రభుత్వం పారిపోయిందని తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ రాష్ట్ర ప్రభుత్వంలో భాగం కాదన్న విషయం గుర్తించాలని జగదీశ్ రెడ్డి సూచించారు. స్పీకర్ మా నోరు నొక్కుతున్నారని తిట్లు తిట్టేవారికే అవకాశం కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. లగచర్ల రైతుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తిపై ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలన నుంచి పారిపోతోందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

## భారీ చోరీ.. మహిళ వద్ద 28 తులాల బంగారం మాయం



**జగిత్యాల టౌన్ డిసెంబర్ 16(ప్రజాక్షేత్రం):**

సోమవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లో గల ఆర్టీసీ బస్టాండ్ లో గుర్తు తెలియని వ్యక్తులు మహిళ వద్ద 28 1/2 తులాల బంగారాన్ని దొంగిలించారు. పోలీసులు, బాధితుల కథనం మేరకు జగిత్యాల రూరల్ మండలం తక్కలపెల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి జలజ అనే మహిళ తన 28 1/2 తులాల బంగారాన్ని బ్యాంకు లో డిపాజిట్ చేస్తాద్దమని వెళ్లారు. కొన్ని కారణాల వల్ల డిపాజిట్ చేయకుండా తిరిగి పాత బస్టాండ్ లో తక్కళ్లపల్లికి వెళ్లేందుకు మంచిర్యాల డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు ఎక్కింది. ఈ క్రమంలో ఇంటికి వెళ్లి చూసే సరికి బ్యాగ్ లో బంగారం లేకపోవడంతో కంగుతిన్న మహిళ భర్తకు తెలపడంతో జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో బాధితురాలి భర్త మిట్టపల్లి రవీందర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఎంక్వయిరీ చేపట్టిన పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్ ను పరిశీలించి, చోరీ చేసిన దుండగులను గుర్తించే పనిలో ఉన్నారు.

## వయోట్‌ను అతలాకుతలం చేసిన తుపాను

- 300మందికి పైగా గాయాలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 ప్రజాక్షేత్రం:**

హిందూ మహాసముద్ర ద్వీపసమూహమైన మయోట్‌ను అత్యంత శక్తిమంతమైన తుపాను అతలాకుతలం చేసింది. ఈ తుపాను ధాటికి వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని స్థానిక మీడియా అంచనా వేసింది. ఆగ్నేయా హిందూ మహాసముద్రంలో ఏర్పడిన చిడో తుపాను గత రాత్రి మయోట్‌ను తాకింది. ఆ సమయంలో గంటలకు 200 కిమీ కంటే ఎక్కువ వేగంతో గాలులు వీచాయి. ఈ గాలుల ధాటికి ఇళ్లు, ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ భారీ తుపాను ధాటికి భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటి వరకూ పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. అయితే, మృతుల సంఖ్య అసాధారణ రీతిలో ఉంటుందని స్థానిక అధికారులు పేర్కొంటున్నారు. వందలు, వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని ఫ్రాన్స్ అంతర్గత మంత్రిత్వ శాఖ తెలిపింది. ‘బాధితులను లెక్కించడం కష్టం. మృతుల సంఖ్య కచ్చితంగా వందల్లోనే ఉంటుదని భావిస్తున్నాం.